# SCR సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు 470

## రామ్ పదారత్ మహ్ తో

1960 నవంబర్, 17

## వర్సెస్

## మిశ్రీ సింగ్ మరియు మరొకరు

## (పి.బి.గజేంద్ర గడ్కర్, ఎ.కె.సర్కార్ మరియు కె.ఎన్.వాంఛూ, న్యాయమూర్తులు)

ఎన్నికలు – అనర్హత – ఆహార ధాన్యములను నిలవ ఉంచుకొనుటకు ప్రభుత్వం తో చేసుకొన్న ఒప్పందము – ప్రభుత్వ సేవలను నిర్వహించుటకు ఒప్పుకున్నాడా – ప్రజా ప్రాతినిధ్య చట్టము, 1951 (43/1951) సెక్షన్ 7(d).

బీహారు ప్రభుత్వం యొక్క , ప్రభుత్వ ధాన్యాన్ని నిలువ చేసే ఒప్పందాన్ని కుదుర్చుకున్న ఒక హిందూ ఉమ్మడి కుటుంబములో అప్పీలుదారు ఒక సభ్యుడు. బీహారు ప్రభుత్వ సేవలను నిర్వహించుటకు అప్పీలుదారు ఒప్పందము కుదుర్చుకున్నాడని , అట్టి సేవా ఒప్పందమునందు , అతనికి ఆసక్తి ఉన్నదన్న కారణము చేత బీహారు శాసన సభ ఎన్నికలకు అతను దాఖలు చేసిన నామాంకణ పత్రాన్ని , అతను ప్రజా ప్రాతినిధ్య చట్టం , 1951 , సెక్షన్ 7 ( d) ప్రకారం అనర్హుడయినాడని, తిరస్కరించినారు. ప్రభుత్వము చేపట్టిన సేవ , ధాన్యాన్ని సరఫరా చేసే పథకము క్రింద ఆహార ధాన్యాన్ని అమ్ముటకు ఉద్దేశింపబడిందని ; కానీ అట్టి ఆహార ధాన్యాన్ని అమ్ముటకు కుదుర్చుకున్న ఒప్పందము కాదని , అందువలన సెక్షన్ 7( d) యొక్క నియమాలు వర్తించవని , అప్పీలుదారు వాదించినారు.

తీర్పు

ప్రభుత్వము యొక్క ఏ సేవను నిర్వహించుటకు కుదుర్చుకున్న ఒప్పందము , కాంట్రాక్టు కాదని, కాబట్టి సెక్షను 7(d) ప్రకారము అప్పీలుదారు అనర్హుడు కాజాలడు, వస్తువులను నిక్షేపించుటకై బెయిల్ పైన విధించిన , తన యొక్క గిడ్డంగులలో భద్రపరచవలెనన్న విధానము , ప్రభుత్వము యొక్క ధాన్యమును అమ్ముట అను సేవ కొరకై కుదుర్చుకున్న ఒప్పందము కాదు. ప్రభుత్వము ధాన్యాన్ని సరఫరా చేసే పనిని చేపట్టింది; కానీ ఒప్పందము మాత్రము ధాన్యాన్ని సరఫరా చేయడానికి కాదు.

**ఎన్.సత్యనాథన్ వర్సెస్ కె.సుబ్రమణ్యం (1955(2) SCR 88 మరియు వి.వి.రామస్వామి వర్సెస్ ఎన్నికల న్యాయస్థానము , తిరునల్వేలి (1933(8) SLR 233)** లోని తీర్పులు వర్గీకరించబడ్డాయి.

సివిల్ అప్పేలెట్ అధికార పరిధి: సివిల్ అప్పీల్ నెం.388/1960

ఈ అప్పీలు , పాట్నా హై కోర్టు , ఎన్నికల అప్పీలు నెం.10/1958 తేదీ: 3-2-1959 ను వ్యతిరేకిస్తూ చేసిన ప్రత్యేక పిటిషను ద్వారా, నివేదించబడింది.

అప్పీలుదారు తరపున: ఎస్.పి.వర్మ
ప్రతివాది నెం.1 తరపున: ఎల్.కె.జా మరియు డి.గోవర్ధన్
ప్రతివాది నెం.2 తరపున: ఎల్.కె.ఝా మరియు కె.కె.సిన్హా

న్యాయస్థానము యొక్క తీర్పు 17-11-1960 నాడు న్యాయమూర్తి , గజేంద్ర గడ్కర్ చే ప్రకటించబడింది.

అప్పీలుదారు – రామ్ పదరత్ మహతొ బీహార్ శాసన సభ సభ్యత్వము కొరకు ప్రజా ప్రతినిధి చట్టము, 1951 యొక్క సెక్షన్ 7( d) ప్రకారము అనర్హుడిగా చేయబడ్డాడా ? ప్రత్యేక సెలవు ద్వారా అనుమతించబడ్డ ఈ అప్పీలునందు మా పరిశీలన కోసం అనుమతించబడ్డ చిన్న ప్రశ్న ఇదే. బీహార్ రాష్ట్రములో, దర్భంగా జిల్లా , దల్ సింగ్ సరాయ్ నియోజకవర్గంలో ఈ అప్పీలుదారు కూడా ఒక అభ్యర్థి. ఇది ద్విసభ్య నియోజక వర్గము ; ఇందు ఇద్దరు అభ్యర్థులను ఎన్నుకొనాల్సి ఉంది ; ఇందు ఒక స్థానము సామాన్యులకొరకు మరొకటి షెడ్యూల్ కులాల వారి కొరకు కేటాయించబడింది , ఇది బీహార్ శాసన సభకు చెందిన నియోజక వర్గము. ఈ నియోజక వర్గము నుండి ఓటర్లను తమ సభ్యులను ఎన్నుకోవాల్సిందిగా పిలుపునిస్తూ , 29-1-1957 న , తమ నామాంకణ పత్రాలను దాఖలు చేయడానికి చివరి తేదీగా నిర్ణయించింది. అప్పీలుదారు 28-1-1957 నాడు తన నామాంకణ పత్రాన్ని దాఖలు చేసినాడు. మరుసటి రోజున మరి ఏడుగురు కూడా తన నామాంకణ పత్రాలను దాఖలు చేసినారు. 1-2-1957 తారీఖున , ఈక్రింద ఉదహరింపబడిన రెండు కారణాలను సూచిస్తూ అప్పీలుదారు నామాంకణ పత్రము నిరాకరించబడింది. అందువల్ల ఆ నిశ్చయమైన రోజున అప్పీలుదారు సహకార సంఘాల తనిఖీ అధికారిగా పభుత్వోద్యోగములో పని చేస్తున్నాడు కావున ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హుడయినాడు. అంతియేకాక అతను బీహార్ ప్రభుత్వము మరియు

నేబి మహతన్ బిషున్ దయాళ్ మహతో అని పిలువబడే ఉమ్మడి కుటుంబము ఏదైతే ప్రభుత్వము యొక్క ధాన్యాన్ని నిలువ వుంచుకునే వ్యాపారాన్ని ఒక ఒప్పందము ద్వారా నిర్వహిస్తున్నదో , అట్టి హిందూ అవిభక్త కుటుంబము యొక్క సభ్యుడై ఉన్నాడు. తరువాత ఎన్నికలు జరిగి శ్రీ మిశ్రి సింగ్ మరియు శ్రీ బాలేశ్వర్ రామ్ , ప్రతివాదులు నెం.1 మరియు 2 లు , సాధారణ మరియు కేటాయింపబడిన స్థానానికి ఎన్నుకోబడ్డారు. ఈ ఎన్నిక , ఎన్నికల పిటిషన్ నెం.428/1957 ద్వారా అప్పీలుదారునిచే సవాలు చేయబడింది. ఈ దరఖాస్తునందు ఎన్నిక కాబడిన ఇద్దరు అభ్యర్థులతో పాటుగా, పోటీ చేసిన అయిదుగురు అభ్యర్థులను కూడా కక్షిదారులుగా చేర్చినారు. ఎన్నికల న్యాయస్థానము ఎదుట , తాను ఆ సమయమునందు బీహారు ప్రభుత్వము యొక్క ఉద్యోగిని కానని అప్పీలుదారు నొక్కి చెప్పినారు. తాను , ఆ ఉద్యోగానికి 13-1-1957 నాడు రాజీనామా చేసానని , 25-1-1957 నాడు అతని రాజీనామా ఆమోదించబడిందని మరియు ఆ దినముననే ఆ ఉద్యోగము నుండి విడుదల చేయబడ్డానని నివేదించినారు. అంతేకాకుండా తన కుటుంబములో విభజన జరిగిందని, మరియు ఆ ఒప్పందము నందు భాగము కాని ఆసక్తి కాని లేదని తెలిపినాడు. ప్రత్యామ్నాయంగా, అప్పీలుదారు తనకు ఏదేని ఆసక్తి ఉన్నట్టుగా తలంచినప్పటికి, అది తప్పుగా సెక్షన్ 7 ( d) యొక్క నిర్వచనాన్ని ఆకర్షింపజాలదని వాదించినారు. ఈ వాదనలను , పోటీ చేసిన ఇద్దరు ప్రత్యర్థులు 1 మరియు 2 , ఎవరైతే ప్రతివాదులు 1 మరియు 2 గా చేర్చబడ్డారో వారు నిరాకరించినారు.

ఎన్నికల న్యాయస్థానము , నామాంకణ పత్రము దాఖలు చేసిన వారు , అర్జీదారుడు ప్రభుత్వోద్యోగి కాడని; కాబట్టి దానివలన; అనిశ్చిత సమయానికి, అతను ప్రభుత్వోద్యోగి అన్న కారణం చేత, ఎన్నికల అధికారి , ఆ నామాంకణ పత్రాన్ని నిరాకరించి తప్పు చేసినాడని పేర్కొన్నది. ఎన్నికల న్యాయస్థానము, కుటుంబ విభజన జరిగిందన్న విషయాన్ని త్రోసి పుచ్చి , ఆ సహాయక సమయమునందు, మరియు బీహారు ప్రభుత్వము యొక్క ఒప్పందము కుదుర్చుకున్నాడు మరియు అతను అట్టి అవిభాజ్య హిందూ కుటుంబమునందు సభ్యుడుగా కొనసాగినాడని పేర్కొన్నది. కాని ఆ ఒప్పంద స్వభావాన్ని పరిగణనలోనికి తీసుకొన్నట్లయితే , దానియొక్క అభిప్రాయమునందు , అతను సెక్షన్ 7( d) ప్రకారం అతడు (అప్పీలుదారు) అనర్హుడని పేర్కొనుటకు సాధ్యము కాదని పేర్కొంది ; కాబట్టి ఎన్నికల అధికారి ఆ మిషతో అప్పీలుదారు యొక్క నామాంకణ పత్రాన్ని నిరాకరించుటయందు తప్పు చేసినాడని కూడా పేర్కొంది. ఫలితంగా ఎన్నికల న్యాయస్థానము , అట్టి ఎన్నికల అర్జీని

అనుమతించి, నామాంకణ పత్రము అసముచితమైన రీతిలో నిరాకరించబడిందని , అందువలన , ప్రతివాదులైన ఇద్దరు పోటీదారుల ఎన్నిక చెల్లదని ప్రకటించింది.

ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ , ప్రతివాదులైన ఆ ఇద్దరు పోటీదారులు , పాట్నా హైకోర్టునందు , రెండు అప్పీళ్లలో (అప్పీలు నెంబరు 9 మరియు 10) గా దాఖలు చేసినారు. హైకోర్టు , అప్పీలుదారు ప్రభుత్వోద్యోగి కాదన్న , న్యాయస్థాన నిర్ణయాన్ని దృఢపరిచింది. ఆ సహేతుకమయిన సమయమునందు అప్పీలుదారు అవిభక్త హిందూ కుటుంబము నందు సభ్యుడన్న న్యాయస్థాన నిర్ణయాన్ని ఒప్పుకొన్నది. కానీ , ఆ ఒప్పందము యొక్క సిద్ధాంతీకరణ రీతిపై , అది న్యాయస్థానము యొక్క అభిప్రాయంపై విభేదించి, ఆ ఒప్పందం యొక్క ఫలితంగా అప్పీలుదారు చట్టం యొక్క సెక్షన్ 7(d) ప్రకారముగా అనర్హుడైనట్లుగా ప్రకటించింది. ఈ నిర్ణయము అప్పీలుదారు యొక్క నామాంకణ పత్రము సరియైన రీతిలో నిరాకరించబడిందన్న అనివార్యమైన ముగింపుకు తీసుకొనిపోతుంది. ఈ అభిప్రాయంపై హైకోర్టు న్యాయస్థానము యొక్క, ప్రత్యర్థులు 1 మరియు 2 యొక్క ఎన్నిక చెల్లదన్న ప్రకటన సరియైనదా కాదా అన్న నిర్ణయాన్ని పరిశీలించవలసిన అవసరము లేదని భావించింది. హైకోర్టు యొక్క ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ , ప్రత్యేక సెలవుతో అప్పీలుదారు ఈ కోర్టును దర్శించినారు; హైకోర్టు , సెక్షన్ 7 ( d) ప్రకారము అప్పీలుదారు అనర్హుడైనట్లు ప్రకటించుట సరియైనదా కాదా అన్న ప్రశ్ననే కోర్టు ముందు లేవనెత్తుట జరిగింది. ఈ ప్రశ్నయొక్క నిర్ణయము , ప్రాథమికంగా, ఈ ఒప్పందము యొక్క సిద్ధాంతీకరణ (నిర్మాణం) యొక్క ప్రభావము పై ఆధారపడి ఉంటుంది.

చట్టమునందలి సెక్షన్ 7 పార్లమెంటు మరియు రాష్ట్ర శాసన సభ యొక్క సభ్యుల అనర్హతను గూర్చిన నిబంధనలను నిర్వచిస్తుంది. ప్రస్తుత అప్పీలు నందు , ఇప్పుడు ఉన్న రీతిలో సెక్షన్ 7( d), మనకు ఏదైతే ప్రస్తుతము సంబంధించిందో , మిగతా విషయాలతోపాటు , ఒక వ్యక్తి అనర్హుడుగా ప్రకటించడానికి, శాసన సభ్యునిగా ఉండడానికి ; తనకు తానుగా గాని తన యందు నమ్మకముంచిన సంస్థగాని; తనకు ఈ సందర్భములో లాభపరిచేదిగాగాని , ఏదేని వస్తువులను సరఫరా చేయడం , ఒప్పందము అమలు చేయు సందర్భములో ఏదైనా వాటా లేక ఆసక్తి ప్రభుత్వము చేపట్టే పనులయందు ఉన్నట్లయితే, అతడు ఏ విధంగా అనర్హుడు అవుతాడో చెపుతుంది. హైకోర్టు మరియు న్యాయస్థానము ప్రకటించిన ఒకేవిధమైన తీర్పుల ద్వారా ఇప్పుడు అప్పీలుదారుకు , ఇపుడు ప్రశ్నించదగ్గ ఒప్పందము , ఆసక్తి ఉందన్న విషయాన్ని విస్మరించలేము ; కాబట్టి ఇది సెక్షన్ 7( d) యొక్క మొదటి అంకాన్ని

తృప్తిపరుస్తుంది. అప్పీలుదారు కుటుంబం , బీహారు ప్రజలకు ధాన్యాన్ని సరఫరా చేసి ఒప్పందము కుదుర్చుకున్నదో, అట్టి సేవలను బీహారు ప్రభుత్వము విడుదల చేసుకున్నది అందువలన వీలయినంతవరకు సెక్షన్ 7( d) యొక్క నిర్వచనము ఆ భాగము వరకు ఆకర్షింపబడుతుంది. సెక్షన్ 7( d) యొక్క చివరి భాగము , ఒక ప్రభుత్వము , కొన్ని ప్రత్యేక విధులు నిర్వహించాలని సంకల్పించినప్పుడు, అట్టి విధులను నిర్వహించుటకు పౌరులతో ఒప్పందము కుదుర్చుకుంటుంది. దీనికి సంబంధించిన నియమాలను సెక్షన్ 7(d) సూచిస్తుంది. ఇంకో విధంగా చెప్పాలంటే, ఏదేని ఒక ప్రభుత్వం తాను చేపట్టిన సేవలను నిర్వర్తించడం కోసం , ఒక పౌరుడు , ఒక వేళ ఆ ప్రభుత్వం చేపట్టిన అట్టి పనులను నిర్వహించుటకు ఒప్పందము కుదుర్చుకున్నట్లయితే , అతను అప్పుడు సెక్షన్ 7( d) నియమాన్ని ఆకర్షించిన వాడవుతాడు. ఈ నియమము అనివార్యంగా రెండు ప్రశ్నలను లేవనెత్తుతుంది. అట్టి ప్రభుత్వము చేపట్టిన సేవలు ఎలాంటివి? ఈ ఒప్పందము అట్టి సేవలు చేయడాని మాత్రమే ఉద్దేశింపబడిందా?

ఈ దశలో , ఈ ఒప్పందము యొక్క ముఖ్య నిబంధనలను పరిశీలించుట అవసరము. ఈ ఒప్పందము 8-2-1956 నాడు మొదటి పార్టీగా పేర్కొనబడిన బీహారు గవర్నరుగారు మరియు రెండవ పార్టీగా విశదీకరించబడిన సంస్థ మధ్యన ఒప్పందము జరిగింది. ఈ ఒప్పందం యొక్క ఉపోద్ఘాతము ప్రకారము రెండవ పార్టీ దర్భంగా జిల్లా యందు ధాన్యాన్ని భండాగారము నందు నిలువ చేసి, ధాన్య సరఫరా పథకము ప్రకారం అమ్మకమునకు దాచాలి. ఈ కార్యక్రమము కొరకు , సరియైన సంరక్షకుడు మరియు బెయిలి ప్రతిఫలంపై అవసరమయి ఉన్నారు. అందు రెండవ పార్టీ , ధాన్యాన్ని నిలువ వుంచుటకు , మరియు సంరక్షకుడుగా ఉండుటకొరకు దరఖాస్తు పెట్టుకున్నాడు ; మరియు మొదటి పార్టీ వారు, రెండవ పార్టీ వారికి, ఒకేసారిగా గాని, సమాయనుసారంగా గాని, ఒప్పందములో సూచించిన నియమాల ప్రకారము ధాన్యాన్ని అప్పగించాలి. ఒప్పందము యొక్క క్లాజు-1 , మొదటి పార్టీ సూచించిన విధంగా , రెండవ పార్టీ వారు ధాన్యాన్ని , మొదటి పార్టీ సూచించిన స్థలమునందలి వ్యాగన్ల నుంచి సేకరించాలి; ఆ తరువాత రెండవ పార్టీ వారు ఆ ధాన్యాన్ని గిడ్డంగులలో నిలువ వుంచి , దల్ సింగ్ సరాయి నుండి , వాటిని తిరిగి మొదటి పార్టీకి , మొదటి పార్టీ ఆమోదించిన గిడ్డంగి వద్ద తూచి, మొదటి పార్టీ సూచించిన స్థలంలో అప్పగించాలి. ఈ ధాన్యం రవాణా అంతయు రెండవ పార్టీ తనంత తానుగాని మొదటి పార్టీ నియమించిన రవాణా గుత్తేదారు ద్వారా జరగాలి. రెండవ క్లాజు , రెండవ పార్టీ దస్త్రాలను నిర్వహించాలని, నిర్దేశించిన నమూనాలో వాటిని నిర్వహించాలన్న బాధ్యతను, ఈ నియమం విధిస్తుంది. క్లాజ్-3 ప్రకారము , రెండవ పార్టీ వారు , దీని అవసరమైన నిలువలు ,

సంస్థాగత సామగ్రి తన స్వంత ఖర్చుపై నిలువ వుంచుట అంగీకరించినాడు. క్లాజ్ –4 ప్రకారము రెండవ పార్టీ ఆహార ధాన్యాన్ని రక్షించుటకు , అందులో పొందుపరిచిన సందర్భాలతో తప్ప , మిగతా పరిస్తితులలో నష్టాన్ని భర్తీ చేయుటకు బాధ్యత వహించి ఉన్నాడు. క్లాజ్ 5 నుండి 8 వరకు మనకు సంబంధించి అవసరమైనవి కావు. క్లాజ్ –9 ప్రకారము రెండవ పార్టీవారు దర్భంగా జిల్లా మేజిస్ట్రేటు గారి పేరున రూ.5 ,000/– ధరావతు పెట్టి , దానిని తనఖా చేయాలి ; మరియు ఇతర నియమాలన్నింటికి విధేయుడై ఉండాలి. క్లాజ్ –10 రెండవ పార్టీ యొక్క ప్రతిఫలాన్ని గూర్చి వివరిస్తుంది. ఇది మొదటి పార్టీవారు ; ఈ ఒప్పందము ప్రకారము , రెండవ పార్టీ వారు పని నిర్వహించినందుకు గాను , రవాణా చేసినందుకుగాను , మొదటి పార్టీ యొక్క ఆజ్ఞానుసారం దానిని సంరక్షించినందుకుగాను, ధాన్యము యొక్క టోకు ధరలు ప్రభుత్వము విధించినట్లుగా , ప్రభుత్వం వారు సమాయనుసారంగా నిర్దిశించిన , నిల్వ ఉంచిన ధాన్యము యొక్క మొత్తము ధరపై వందకు ఒక రూపాయ చొప్పున ప్రతిఫలము చెల్లించాలి. ఈ ఒప్పందాన్ని ముగించిన సందర్భములో , రెండవ పార్టీవద్ద ఉన్న మొత్తము నిల్వలను , మొదటి పార్టీ తీసుకున్నట్లయితే , అట్టి పరిస్థితిలో , రెండవ పార్టీకి ఎలాంటి ప్రతిఫలము చెల్లించవలసిన అవసరము లేదని ఈ క్లాజు కలుపుకుంటుంది. మిగతా నియమాలను ఇచట ప్రస్తావించవలసిన అవసరము లేదు.

ఈ ఒప్పందాన్ని గమనించినట్లయితే అది బెయిల్ మెంటు రూపములో ఉన్నదిగా చెప్పవచ్చు. రాష్ట్ర ప్రభుత్వము ఆహార ధాన్యాలను , భాండా గారము నిలువ వుంచే పనిని ఒక బెయిలీకి అప్పగించ తలపెట్టింది. ఈ ఒప్పందము ద్వారా, ఆ వాణిజ్య సంస్థ , ప్రభుత్వమునకు చెందిన ఆహార ధాన్యాలను గిడ్డంగులలో నిల్వ వుంచే పనిని నిర్వహించడానికి ఒప్పుకున్నది అనుటలో సందేహము లేదు ; ఒక వేళ ఇట్లు ఆహార ధాన్యాలను నిలువ ఉంచే పనిని రాష్ట్ర ప్రభుత్వము చేసినట్లయితే , ఇప్పుడు ఉన్న ఒప్పందము ఖచ్చితంగా సెక్షన్ 7( d) యొక్క నియమాలను స్పష్టంగా ఆకర్షిస్తుంది. శ్రీ వర్మ , ఇప్పుడు ప్రభుత్వం చేపట్టిన సేవ ధాన్యాన్ని సరఫరా చేసి అమ్మే పథకం క్రిందకు వస్తుందని ; మరియు ఆ ఒప్పందము , అట్టి ధాన్యాన్ని అమ్మకానికి సంబంధించి అయితే తప్ప , అది సెక్షన్ 7( d) యొక్క నియమాలను ఆకర్షించదని వాదించినారు. దురదృష్టవశాత్తూ , రాష్ట్ర ప్రభుత్వము ధాన్యాన్ని సరఫరా చేసే పథకాన్ని ఎన్నికల ట్రిబ్యునల్ ముందు ప్రవేశ పెట్టలేదు ; కాబట్టి , రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకము సేవల స్వభావము యొక్క పరిధి ఒక సందేహాస్పద ఒప్పందాన్ని సూచింపపడుటను మాత్రమే నిర్ణయించబడుతాయి. ఈ ఒప్పందము, రాష్ట్ర పభుత్వము బీహారు ప్రజలకు అమ్మాలనుకున్న ధాన్యాన్ని గిడ్డంగులలో నిలువ వుంచాలనుకున్న విషయానికి సంబంధించింది. కానీ, ఈ ధాన్యాన్ని గిడ్డంగులలో

నిలవ ఉంచడము అనేది, ధాన్యాన్ని అమ్మాలనుకున్న ఉద్దేశ్యములో ఒక తప్పనిసరియై అంతర్భాగమా; అట్లయినచో అట్లు గిడ్డంగులలో నిలవ వుంచే ఒప్పందము , తప్పనిసరిగా అమ్మకానికి సంబంధించిన ఒప్పందంగా పరిగణించాలా ? మా అభిప్రాయమునందు , ఇచట చూపబడిన ధాన్యాన్ని గిడ్డంగులలో నిలవ వుంచుట అనేది ప్రభుత్వము యొక్క సరఫరా పథకములో అంతర్భాగంగా అవలంబించిన పద్ధతి అని ఒప్పుకొనుట కష్టమవుతున్నది.

సిద్ధాంతపరంగా ఆలోచించినట్లయితే ఆహార ధాన్యాన్ని అమ్మే పథకం కొనసాగించుటకు , ఆహార ధాన్యాన్ని తప్పనిసరిగా నిల్వ ఉంచాల్సిన అవసరము లేదు ; ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వము వాటిని నిలువ వుంచుకోకుండా కూడా ధాన్యాన్ని సరఫరా చేసే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించవచ్చు. కాబట్టి కొన్ని సందర్భాలలో మాత్రమే ఆహార ధాన్యాలను గిడ్డంగులలో నిలువ వుంచే పనిని ఈ పథకములో ఒక తప్పనిసరి భాగంగా చెప్పవచ్చు. ఒప్పంద ప్రకారము ధాన్యాన్ని విక్రయించడం అనేది ఎప్పుడూ కూడా ఈ వాణిజ్య సంస్థ దగ్గర జరగకపోవడం గమనించదగ్గ విషయం. అట్టి విక్రయాలు ఎల్లప్పుడూ , వేరే దుకాణాల వద్ద మాత్రమే ఈ అమ్మకం జరిగింది ; ఈ విధంగా ధాన్యాన్ని గిడ్డంగులలో నిల్వ ఉంచి, వాటిని అమ్మకానికి మధ్య కాల వ్యవధిలో ఆలస్యం ఉంది. ఈ ఒప్పందము ప్రకారము , ఈ వ్యాపార సంస్థ యొక్క విధి ఏమంటే , వస్తువులను సక్రమంగా ఒక రక్షకుడుగా పరిరక్షించి , వాటిని తూచిన అనంతరము మొదటి పార్టీ సూచించినట్లుగా వాటిని అప్పగించుట మాత్రమే. ఇచట బెయిలీ యొక్క పారితోషికము రూ.1 శాతము మొత్తం నిల్వ ఉంచి , తన రక్షణ నుండి రవాణా చేసిన సరకు యొక్క మొత్తము విలువ యొక్క దానిలో రూ.1 శాతము మాత్రము అన్న విషయాన్ని తిరస్కరించలేము. అది గిడ్డంగుల అద్దెతో సహ పారితోషికాన్ని నిర్ణయించడానికి అవలంబించిన పద్దతిగా గమనించవచ్చు , ఇది ధాన్యాన్ని అమ్మకానికి జరిగిన ఒప్పందంగా, పరోక్షంగా కూడా జరిగిన ఒప్పందంగా అనలేము. ప్రభుత్వము ధాన్యాన్ని రైతులవద్ద కొనుట గాని , కొనిన తరువాత , వాటిని అమ్ముట కొరకు గిడ్డంగులకు సరఫరా చేయుటగాని , అట్టి ఒప్పందాన్ని ధాన్యాన్ని అమ్మకం కొరకు సరఫరా చేసిన ఒప్పందంగా చెప్పవచ్చా ? ధాన్యాన్ని కొనుట ; వాటిని రవాణా చేయుట అనే విధానాన్ని వాటిని సరఫరా చేయుట లేక అమ్ముట కొరకు అన్న పథకములో ఒక తయారీ భాగమని చెప్పవచ్చు. కానీ రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయదారులతో గాని ; రవాణా సంస్థతో గాని కుదుర్చుకున్న ఒప్పందాన్ని , వస్తువులను అమ్ముటకొరకు కుదుర్చుకున్న ఒప్పందంగా నమ్ముట కష్టతరమైనది. మేము ఒప్పందం యొక్క నియమాలను జాగ్రత్తగా పరిశీలించినాము; రికార్డుల ప్రకారము , అని ఇప్పుడు ఉన్నట్లుగా ; వస్తు నిక్షేపము కొరకు జరిగిన

ఒప్పందము, బెయిలీ తన యొక్క గిడ్డంగినందు , ధాన్యాన్ని నిలువ వుంచి ఆ ధాన్యాన్ని అమ్మే సేవ కొరకు విధించిన నియమంగా , ఏదైనా రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించ తలపెట్టిందో , అట్టి ఒప్పందం మరియు సెక్షన్ 7( d) యొక్క నిర్వచనము పరిధిలోనికి వస్తుందన్న హైకోర్టు ముగింపును ఆమోదించలేకున్నాము.

బీహారు రాష్ట్ర ప్రజలకు ధాన్యాన్ని సరఫరా చేయాలనే నిర్వహణ బాధ్యతను సేవగా చేపట్టినారన్న విషయాన్ని హైకోర్టు ముందు విభేదించలేదు. ఈ ఒప్పుకోలు వలన బీహారు ప్రభుత్వము చేపెట్టిన సేవా కార్యక్రమములో పాలుపంచుకొనే ఒప్పందములో ఈ వాణిజ్య సంస్థకు ఆసక్తి ఉన్నదనేది నిర్వివాదాంశము. అప్పీలుదారు యొక్క ఈ ఒప్పందము హైకోర్టు తప్పనిసరిగా అనుమానించిన దారికే చేరుతుందని అనివార్యంగా కనపడుతుందని అనలేము ; ఒక వేళ ప్రభుత్వము నిర్వహించదలచిన సేవ ధాన్యం యొక్క సరఫరా అయినట్లయితే , బెయిలి నిర్వహించతలపెట్టిన సేవను కొనసాగించుటకు ఆమోదించిన ఒప్పందము చేసుకున్నది. ధాన్యమును నిలువ వుంచుటకు అయినప్పుడు, అది ధాన్యాన్ని సరఫరా చేయుటకు కుదుర్చుకున్న ఒప్పందము ఎలా అవుతుంది , సాంకేతికంగా యిది సరియైనదే కావచ్చు , కానీ , పౌరునిపై అనర్హతను విధించే శాసనపరమైన నియమముతో వ్యవహరించేటప్పుడు , ఒక సాధారణమైన విస్తృతమైన దృక్పథాన్ని అనుసరించేముందు, దానిని అవసరమైన విషయాలను పరిగణనలోనికి తీసుకోకుండా , అవి సాంకేతికపరమైనవని విచక్షణ చూపుట సరియైనది కాదు , ఇచట చిన్న ప్రశ్న ఏమంటే , ధాన్యాన్ని సరఫరా చేయాలన్న పనిని ప్రభుత్వమే నిర్వహించ తలచినప్పుడు , అది ధాన్యాన్ని సరఫరా చేయుటకు జరిగే ఒప్పందము అవుతుందా ? మా ఉద్దేశమునందు దీనికి సమాధానము మాత్రము తప్పక "వ్యతిరేకమే"; అందుకనే అప్పీలుదారు దావా సెక్షన్ 7( d) ప్రకారం జరిగిన తప్పుగా పేర్కొని , దీని యొక్క ప్రభావాన్ని సరియైన రీతిలో ప్రశంసించకుండా, హైకోర్టు తప్పుడు నిర్ణయానికి వచ్చిందని మా భావన.

**ఎన్.సత్యనాథన్ వర్సెస్ కె.సుబ్రమణ్యన్** [1955] 2 S.C.R. 83 కేసులో ప్రకటించబడిన తీర్పు తన నిర్ణయాన్ని సమర్థిస్తుందన్న అభిప్రాయంతో హైకోర్టు ఈ పై నిర్ణయానికి వచ్చింది. ఈ దావాయందు అప్పీలుదారు , ఒక గుత్తేదారుగా ఒక ఒప్పందము కుదుర్చుకున్నాడు. దాని ద్వారా అతనికి గవర్నరు జనరల్ గారి దగ్గరినుండి తపాలా వస్తువుల రవాణా కోసం మోటారు వాహనాలు సమకూర్చుటకు, ఒక ప్రత్యేకించబడిన సమయానికొరకు , ఈ సేవ చేయుటకు , ఈ గుత్తేదారుకు ఒక ప్రతిపాదన వచ్చింది మరియు గవర్నరు జనరల్ గారు ఆ ప్రతిపాదనను ఆమోదించారు. ఈ

ప్రతిపాదన ఫలితంగా , ఈ ఒప్పంద కాలమందు రూ.200 ఈ గుత్తేదారుకు చెల్లించడానికి అంగీకరించింది. ఇది అతని సేవలకు ప్రతిఫలంగా ఈయబడింది. ఈ ఒప్పందం గురించి కోర్టు ముందు రెండు ప్రశ్నలు లేవనెత్తినట్లుగా తెలుస్తున్నది. మొదటిది సెక్షన్ 7( d) నియమము పరిధిలోని వచ్చునట్లుగా కేంద్ర ప్రభుత్వము ఎట్లాంటి సేవను నిర్వహించలేదు , ఎందుకంటే తపాలా సంచులు , మెయిల్ వస్తువులు రవాణా చేయుటకు గుత్తేదారు ద్వారా ఏర్పాటు చేసుకుంది కాబట్టి , ప్రభుత్వము , తన సార్వభౌమాధికార నిర్వహణలో మెయిల్ సేవల కొరకు ఏర్పాటు చేయలేదు కాబట్టి , కాని భారతీయ తపాలా కార్యాలయాల చట్ట ప్రకారం ప్రజా సౌకర్యార్ధము ఈ సేవలను ప్రభుత్వము చేపట్టింది అన్న వాదనను తిరస్కరించింది. తపాలా శాఖ చాలా ఉపయోగకరమైన సేవలను అందిస్తున్నది. అప్పీలుదారు ప్రభుత్వంతో ఈ ఒప్పందము ద్వారా , ఒక నిశ్చితమైన దారిలో ఈ సేవలను నిర్వహించుటకు అంగీకరించారు. ఆయన ఇంకా, ఈ ప్రస్తుత దావా, చట్టము యొక్క సెక్షన్ 7(d) లో చూసిన నియమానికి సూటియైన ఒక చక్కని ఉదాహరణ అని న్యాయమూర్తి సిన్హా పేర్కొన్నారు. ఆయన దాని గురించి చెప్తూతూ ఇది లాభకరమైనది అని చెప్పలేము ; అని పేర్కొన్నారు. ఈ చక్కటి, తిన్నని ఉదాహరణ, మాయొక్క అభిప్రాయంలో సెక్షన్ 7( d) యొక్క పరిధిలో ఏ రకమైన ఒప్పందాలు చేరుతాయో, నిర్వచించినాడు. పభుత్వము నిశ్చితమైన సేవ లేదా సేవలను అందించాలి , మరియు ఆ ఒప్పందము కూడా నిశ్చితమైన సేవ లేదా సేవలను జరిపించుటకే ఉద్దేశింపబడాలి. ఇదే సంక్షిప్తంగా, ఎన్.సత్యనాథన్ [1955] 2 S.C.R. 83 కేసులో వివరించబడిన ఒప్పంద సారము. వస్తువులను జాగ్రత్తగా నిలువ వుంచుట కొరకై కుదుర్చుకున్న ఒప్పందాన్ని , ఒక స్థల నివాసితులకు సరఫరా చేసి అమ్మే ఒప్పందంగా ఎలా ఊహించగలము మరియు హైకోర్టు తన ముగింపుకు మద్దతుగా ఏవిధంగా సహకరిస్తుందో తెలియచేయుట కష్టమైన విషయం.

ఈ సందర్భములో శ్రీ ఝా , ప్రతివాదుల తరపున , మా యొక్క దృష్టిని మద్రాసు హైకోర్టు యొక్క **వి.వి.రామస్వామి వర్సెస్ తిరునల్వేలి ఎన్నికల ట్రిబ్యునల్ (1953) 8 E.L.R. 233** కేసులో ప్రకటించి తీర్పుకు మరలించినారు. ఆ కేసులో కోర్టు నాలుగు కేసుల వరకు సంబంధించి ఉంది. ఇందు, నాలుగు కేసులలో ఒప్పందము చేసుకొను వ్యక్తి “మద్రాస్ ప్రభుత్వము యొక్క ధాన్యాన్ని సురక్షితంగా నిలువ ఉంచుటకు ; సురక్షిత స్థానములో నిలవ చేయుటకు , ప్రభుత్వ సూచనల ప్రకారము అమ్మడానికి” ఒప్పుకొన్నాడు. వేరే విధంగా, ఈ ఒప్పందం, ఆహార ధాన్యాన్ని నిలువ ఉంచి, సురక్షిత పరచడమే కాకుండా వాటిని అమ్ముటకు కూడా చేసుకొనబడింది ; దీని యొక్క స్వభావము

ఏమంటే, ప్రభుత్వము యొక్క ఒప్పుకొన్న సేవలను నిర్వహించుట. ఈ ప్రస్తుత అప్పీలు నందు , ఇది ప్రతివాదులకు సహకరించదు.

ఫలితంగా , హైకోర్టు ట్రిబ్యునల్ యొక్క నిర్ణయాన్ని ప్రతికూలము చేయుటకు నిర్ణయించడము , మరియు ఇచ్చట ప్రశ్నించబడ్డ ఒప్పందము చట్టములోని సెక్షన్ 7( d) నియమాన్ని ఆకర్షిస్తుందన్న విషయము సహేతుకమైనది కాదని నిర్ణయిస్తున్నాము. కావున , ఈ అప్పీలును అనుమతించి హైకోర్టు ప్రకటించిన తీర్పును రద్దు పరచుతున్నాము. ఇంకా ఒక ప్రశ్న పరిశీలన కొరకు మిగిలి ఉన్నందున ఈ విషయాన్ని పూర్తిగా ముగించలేకపోతున్నాము. ఆ ప్రశ్న ఏమంటే , అప్పీలుదారు యొక్క నామాంకణ పత్రము అనుచితంగా తిరిస్కరింపబడుట మూలంగా , ప్రతివాది నెం.1 దే కాకుండా, రెండవ ప్రతివాది యొక్క ఎన్నిక కూడా చెల్లనేరనిదిగా ప్రకటించాలా ? ఎన్నికల ట్రిబ్యునల్ మొత్తము ఎన్నికను చెల్లనిదిగా ప్రకటించింది , మరియు ఇద్దరు ప్రతివాదులు ఇట్టి నిర్ణయాన్ని హైకోర్టు నందు సవాలు చేసినారు. ఏది ఏమైనా హైకోర్టు అప్పీలుదారు యొక్క నామాంకణ పత్రము సరియైన విధంగా తిరిస్కరింపబడినదని యోచించుట చేత , ఆ విషయాన్ని కూడా ఇతర అంశాలతో పాటు పరిశీలింపబడాలి. ఈ అంశాన్ని హైకోర్టు ఇప్పుడు పరిశీలించాల్సి వుంది. కాబట్టి మేము హైకోర్టు యొక్క ఆదేశాలను రద్దు పరచి ఈ కార్యవర్తనములను , అదే కోర్టుకు తిరిగి పంపుతున్నాము. ఆ కోర్టు తిరిగి ఆ ప్రశ్నను పరిశీలించి , అప్పీళ్లను త్వరితంగా చట్ట ప్రకారము పరిష్కరించవలసినదిగా ఆదేశించనైనది. ఈ పరిస్థితులలో , కక్షిదార్లను ఎవరి ఖర్చులు వారే భరించవలసినదిగా సూచించ నైనది. హై కోర్టులోని ఖర్చుల విషయాలను, అప్పీళ్లు నిర్ణయిస్తాయి.

అప్పీలు అనుమతించడమైనది.